

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

13 ఆగస్టు 2025 పేజీలు : 08

బుధవారం












వీఎస్‌యూలో యాంటీ ర్యాగింగ్ డే 08లో

జిల్లా వ్యాప్తంగా జాతీయ నులి పురుగుల దినోత్సవం

లోపల పేజీలలో

నేడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నెల్లూరు పర్యటన 08లో


## పేదరిక నిర్మూలనకు పీ-4లో భాగస్వాములు కండి

### జువెలరీ షాపుల నిర్వాహకులతో కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పీ-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమంలో అభివృద్ధి చెందిన వ్యాపార కుటుంబాలు భాగస్వాములై ఆపన్నులకు సహాయ సహకారాలు అందించాలని


-మిగతా 2లో


## సౌత్ మోపూరులో వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మంచి పరిపాలన చేస్తున్న చంద్రబాబు నాయుడుకి సంఘీ భావంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సౌత్ మోపూరు గ్రామంలో వందలాది ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఆగస్టు 15 నుంచి మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ దివాళా తీసినా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిన పెడుతున్నారని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశాదిశా మార్చే పోలవరాన్ని అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని తెలియజేశారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కూటమి ప్రభుత్వానికి అందరూ ప్రజలందరూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరిటాల పదవిపట్ల హర్షాతిరేకం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవా సహకారసంఘం (ఎస్‌ఎఫ్‌ఎస్‌సిఎస్) చైర్మెన్‌గా స్థానిక ఆర్యవైశ్యసంఘ నాయకుడు పరిటాల సత్యనారాయణ నియమితులుకావడంపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి ఆర్యవైశ్యసంఘ నాయకుల ఆధ్వర్యంలో సత్యనారాయణ చేత కేక్‌కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. బాణాసంచామోతల మధ్య సత్యనారాయణను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆర్యవైశ్యులను గుర్తించారని, గతంలో ఎన్నడూలేని విధంగా సొసైటి చైర్మెన్‌పదవికి నామినేట్ చేయించారని వారంతా పేర్కొంటూ మంత్రి ఆనంకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ఆర్యవైశ్యసంఘ నాయకులు, తెలుగుదేశం నాయకులు సత్యనారాయణను సన్మానించి అభినందించారు. సత్యనారాయణకు తగిన గుర్తింపు లభించిందని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంత్రి ఆనం ప్రత్యేకంగా సత్యనారాయణను నామినేట్‌చేయించారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులోని సిండికేట్‌రైతుసేవా సహకారసంఘం బ్యాంకింగ్ కార్యకలాపాలతో ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేట మండలాల్లోని పలు గ్రామాల పరిధిగా ఉందని, ఈప్రాంత రైతులకు సేవలందించే భాగ్యం సత్యనారాయణకు లభించిందని తుమ్మల పేర్కొన్నారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, పంటరుణాలు విరివిగా అందించి సంస్థ వ్యాపారలావాదేవీలను పెంపొందించి సొసైటీని లాభాలబాటలో నిలపాలని



తుమ్మల చంత్రారెడ్డి సత్యనారాయణకు సూచించారు. తనపై ఎంతో విశ్వాపం ఉంచి ఈపదవిని అప్పగించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో, సంపూర్ణసహకారంతో సొసైటి అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు మెరుగైన సేవలందిస్తానని సత్యనారాయణ పేర్కొన్నారు. తనకు ఈపదవి లబించేలా సహకరించిన తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, తుమ్మల చంద్రారెడ్డి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలని సత్యం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ నాయకులు దోర్నాదుల సురేష్‌బాబు, పొన్నూరు హజరత్తయ్య, దోర్నాదుల మల్లికార్జున, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేవ్వర్లునాయుడు, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, పలువురు తెలుగుదేశం నాయకులు, ఆర్యవైశ్యసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 98శాతం చిన్నారులకు ఆల్‌బెండాజోల్‌మాత్రలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో 98శాతం మంది చిన్నారులకు నులిపురుగులనివారణ(ఆల్‌బెండాజోల్) మాత్రలను మంగళవారం మ్రింగించారు. స్థానిక అర్బన్ పిహుచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. 35అంగన్‌వాడీ కేంద్రాలు, 11కాలేజిలు, 34 ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో 11846మందికిగాను 11634మందికి ఈ మాత్రలను మ్రింగించారు. వైద్యాధికారిణి డాక్టర్ అస్మా జ్యోతినగర్ అంగన్‌వాడీకేంద్రం, ఎంపిపి ప్రాథమిక పాఠశాలల్లో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆమె స్వయంగా చిన్నారులకు నులిపురుగుల నివారణా మాత్రలను మ్రింగించారు. అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అస్మా మాట్లాడుతూ.. ఆల్‌బెండాజోల్ మాత్రలు ప్రతి ఆరునెలలకొకదపా వేసుకోవాలని సూచించారు. ఈమాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత, మరుగు మాల్‌న్యూట్రిషన్ నివారించవచ్చన్నారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. భోజనానికి ముందు, తరువాత చేతులను శ్రభ్రంగా కడుక్కోవాలని ఆమె సూచిస్తూ చేతులను శుభ్రం చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఎంపిహెచ్‌ఏ(ఎం) జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మెప్మా ఏవో జి.మాధవి, ఆర్.పి సుష్మ, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిమలూరులో ప్రకృతివ్యవసాయ క్షేత్రపరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతివ్యవసాయం గురించి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేలా 3రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా మహిమలూరులో క్షేత్రప్రదర్శన, పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడిషనల్ డిపిఎం మునిరత్నం ప్రకృతివ్యసాయ విధానాలు, తద్వారా లభించే లాభాలు గురించి వివరించారు. గ్రామంలో ప్రకృతివ్యవసాయం ద్వారా వేసిన పంటలను చూపించారు. సస్యరక్షణకు వినియోగించే కషాయాన్ని తయారుచేసే విదానాన్ని వారు నేరుగా చూపించి వివరించారు. ఏడిఏ ఇ.శైలజాకుమారి మొక్కల ఎదుగుదల, మొక్కల సాంద్రత గురించి వివరించారు. మండలవ్యవసాయాధికారి కె.కిషోర్ బాబు ఏటిఎం, మోడల్‌బెడ్స్ తయారి, మొక్కలు నాటేవిధానం, ఆకుకూరలపెంపకం, సాగు విధానం తదితర అంశాలగురించి రైతులకు, సిబ్బందికి వివరించారు. సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. డిఎంఎంపి ఐ.శ్రీనివాసులు మాట్లాడుతూ డైమండ్ బెడ్ ప్రిపరేషన్, సోయింగ్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ అండ్ ఫెర్టిలైజేషన్ ప్రాజెక్ట్‌ఎగ్జిక్యూటివ్ కె.కోటేశ్వరరావు, డిజిటల్ మాస్టర్ ట్రైనర్ విజయసింహ, మాస్టర్‌ట్రైనర్ ఏ.వెంకటలక్ష్మి, ఎం.రమణారెడ్డి, ఏయివో కృష్ణవేణి, వివిఏలు, విహెచ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ హర్షవర్ధన్ మృతి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో చలివేంద్రం గ్రామానికి చెందిన హర్షవర్ధన్ తీవ్రంగా గాయపడి ఈనెల రెండో తేదీ నుంచి 12వ తేదీ వరకు ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చివరకు తుది శ్వాస విడిచినారు. స్థానిక ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డి ఈ విషయాన్ని మంగళవారం తెలియజేశారు. దాదాపు 11రోజులు మృత్యువుతో పోరాటం చేసి ప్రాణాలు కోల్పోగా తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. గంగాల వెంకట కార్తీక్ ప్రమా దం జరిగిన రోజు సంఘటన స్థలంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటన తెలిసిందే. బైక్‌పై వెళ్తున్న వీరిద్దరిని ఆర్టీసీ బస్సు ఢీకొనగా ప్రమాదం జరిగింది.

## వల్లూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వల్లూరు గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ నిర్వహించింది. వరిలో మేలైన యాజమాన్య పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చని వ్యవసాయ అధికారిని జోత్స్న రాణి తెలియజేయడం జరిగింది. సమగ్ర సస్యరక్షణ, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. సేంద్రియ పద్ధతులన అవలంబించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించడమే కాకుండా మేలైన ఉత్పత్తులను సాధించవచ్చున్నారు. లింగాకర్షక బుట్టలు, ట్రైకో కార్డ్స్ జిగురు అట్టలను వరి పొలంలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు.

## ప్రభుత్వ భూముల తారుమారు కేసులో కాకాణికి బెయిల్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డిజిటల్ ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూమి రికార్డులను తారుమారు చేసి భూములను స్వాహా చేశారనే కేసులో నిందితుడైన కాకాని గోవర్ధన్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ నెల్లూరు 2వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శారదారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 25వేల రూపాయలు వంతున ఇద్దరు జామీను దారుల పూచికత్తుతో గోవర్ధన్‌రెడ్డిని విడుదల చేయాలని న్యాయమూర్తి తన ఉత్తర్వులో ఆదేశించారు. అలాగే పోలీసుల దర్యాప్తులో వారికి గోవర్ధన్ రెడ్డి సహకరించాలని కోర్టు నిబంధన విధించింది. ఉభయ పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పై ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం కాకాని గోవర్ధన్ రెడ్డి జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్ లోఉన్నారు.

## పంట సాగు చేసిన రైతులు ఈ క్రాఫ్ తప్పనిసరి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ సూచించారు. ఉదయగిరి మండలం శకునాలపల్లి, కృష్ణం పల్లిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారుల సూచనలు మేరకు మాత్రమే ఎరువులు పురుగు మందులు వినియోగించాలని సూచించారు. రైతులు పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని సూచించారు. అప్పసముద్రం గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయగిరి ఉద్యాన శాఖ అధికారి జయశ్రీ, వీఏఏ వెంకటపతి, విహెచ్ఎ శేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగులు నివారణ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏఎస్ పేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఐటిఐ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హసనాపురం గ్రామంలో ఉన్న ఐటిఐ కళాశాలలో జరుగుతున్న నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలీ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రతి 6నెలలకు ఒకసారి నిర్వహిస్తారని తెలిపారు. ఒకసంవత్సరం నుండి 19 సంవత్సరాలు ఉన్న పిల్లలకు మాత్రలుఇవ్వడం జరుగుతుంది. అలాగే ప్రతి ఒక్కరూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారుఈ కార్యక్రమాన్ని ప్రతి, అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్, పాఠశాల, కళాశాల లో నిర్వహించారు అలాగే ఈరోజు పాఠశాలకు హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 20న వారికి మాత్రలు మింగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తిరుమల వైద్యాధికారిణి డాక్టర్ బి.జ్యోతి రాణి, ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ గౌస్ బాషా, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు
# పీ-4లో భాగస్వాములు కండి

*(మొదటి పేజీ తరువాయి)*

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆకాంక్షించారు. పీ-4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శి బాధ్యతలను స్వీకరించాలని అవగాహన కల్పించేందుకు స్థానిక ఆచార్య వీధిలోని జైన్ గోల్డ్, ఖజానా జ్యువెలర్స్, న్యూ ఆంధ్ర జ్యువెలర్స్, జైన్ సిల్వర్ ప్యాలెస్ నిర్వాహకులను కమిషనర్ మంగళవారం ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు. జువెలరీ షాపుల నిర్వాహకులతో కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ రూపాల్లో సహాయం అందించనున్న మార్గదర్శికి, బంగారు కుటుంబానికి మధ్య ప్రభుత్వం సంధానకర్తగా నిలిచి చిన్న వ్యాపారాలకు ఆర్థిక చేయూత, విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్, ప్రొఫెషనల్ నెట్వర్క్ లకు అనుసంధానం చేయడం, సాంకేతిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, సూక్ష్మ సాగునీటి పారుదలను అందించడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులకు స్కాలర్షిప్ కల్పించడం, వైద్య చికిత్సలకు నిధులు సమకూర్చడం, అనాధాశ్రమాలకు అభ్యాస సాధనాలను సమకూర్చడం తదితర కార్యక్రమాలను నిర్వహించనుందని వివరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి చెందిన వ్యాపార కుటుంబాలు మార్గదర్శకులుగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కమిషనర్ వారిని ఆకాంక్షించారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడి స్కూల్స్ లలో, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలల్లో మధ్యాహ్నం భోజనానంతరము ఆల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం నిర్వహిస్తునమాని, ఈ కార్యక్రమంలో భాగంగా చేజర్ల హైస్కూల్‌ను బుధవారం డాక్టర్ మెహతాబ్, డాక్టర్ అంశుధర్ సందర్శించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులు. ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను పిల్లలకు అందకుండా ఈ సూక్ష్మక్రిములు గ్రహించి పిల్లలను శక్తిహీనులుగా మారుస్తాయి. దీంతో పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, బుద్ధి మాంద్యం, శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయి. 1-19 వయస్సు ఉన్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులి పురుగుల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయవచ్చునని తెలియజేశారు. పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పిల్లలు ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోవడం, శుభ్రమైన నీటిని తాగడం, ఆడుకునేటప్పుడు చెప్పులు ధరించడం, ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన అనంతరం చేతులు, కాళ్లు సబ్బుతో కడుక్కోవడం, మంచి ఆహారం తీసుకోవడం, పండ్లు, ఆహార



పదార్థాలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని తెలియజేశారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, రెండేళ్ల లోపు చిన్నారులకు సగం మాత్ర (200 ఎంజీ) నీటిలో కలిపి తాగిస్తామని, ఆల్బెండజోల్ మాత్రలు మాత్రలు తీసుకోకూడని వారు ఏడాది లోపు పిల్లలు గర్భవతులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ మాత్రలు వేసుకోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంగయ్య, పిహెచ్ఎన్ జి.నవమణి, ఆరోగ్య సహాయకులు ఎం.మహీంద్రారెడ్డి, వై.శివశంకర్ రెడ్డి, ఇ.మస్తాన్, హైస్కూల్ హెడ్మాస్టర్ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం




## 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో ఆరోగ్యవంతమైన చిన్నారుల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని బద్దెపూడి నరసింహగిరి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం బుజబుజనెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రలనుఅందజేస్తున్నామన్నారు. 2015 నుండి ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం నిర్వహిస్తున్నారని, దీనిని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ అమలు చేస్తుందన్నారు. సంవత్సరంలో రెండుసార్లు ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అన్ని పాఠశాలలో, అంగన్వాడీలలో ఒకరోజు నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఆల్బెండజోల్ మాత్రలను నులిపురుగుల నివారణకు పిల్లలు, కౌమార దశలోని వారికి సామూహిక మందులు పంపిణీ కింద అందజేయడం జరుగుతుందన్నారు. యుపీహెచ్‌సి హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పిల్లలు కొన్నిసార్లు తినమంటే ఆకలి కావడం లేదంటారు. తరచూ విరోచనాలు చేసుకుంటారు, పోషకాహారం తినక బరువు తగ్గిపోతుంటారు. రక్తం తగ్గిపోయి బలహీనంగా కల్పి కనిపిస్తుంటారు. ఎందుకు ఇలా చేస్తున్నారో తెలియక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాలలోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు, రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి, రోగాల బారిన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, శేషు స్కూల్ కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు, పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, డి.శ్రీనివాసులు, టిడిపి నాయకులు పి.నరేష్, డి.రమేష్, సాయి, కరిముల్లా, జనసేన నాయకులు కె.సురేష్, ఏఎన్ఎం ఎ.పావని, ఆశా వర్కర్ ఆర్.యశోద తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు నెల్లూరు నగర 3వ మహాసభలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నెల్లూరు నగర 3వ మహాసభలు బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో ఘనంగా జరిగాయి. ముందుగా అమరవీరుల పతాకాన్ని సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. మహాసభలకు ఆర్.ఎం.సునీల్ కుమార్ అధ్యక్షత వహించారు. అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు అనేక సంవత్సరాలు నుండి పనిచేస్తుంటే రిటైర్మెంట్ పేరుతో నిర్దాక్షిణ్యంగా 93 మంది కార్మికులను పనిలో నిలిపివేయడం అన్యాయం అని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించేంతవరకు వారిని పనిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలు తీసుకుంటున్న మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోవడం సరైన చర్య కాదని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు



కొనసాగిస్తామని తెలిపారు. పాలకులు అధికారంలోకి రావడం కోసం వివిధ రకాల వాగ్దానాలను చేస్తున్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు గాలికి వదిలేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశాలలో నూతన కమిటీని 75 మందితో ఎన్నుకోవడం జరిగింది. 18 మంది ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులుగా సి.హెచ్.మనోజ్ కుమార్, కార్యదర్శిగా ఎం అశోక్, ట్రెజరర్‌గా మట్టిపాటి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ మహాసభలలో యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు సిఐటియు నగర అధ్యక్షులు అత్తిమూరి శ్రీనివాసులు ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, నగర కార్యదర్శి కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో వడ్డెరలకు ఇచ్చిన హామీలను, కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని, ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.దయాకర్, జిల్లా అధ్యక్షులు కే.వెంకటేష్ కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరలు మట్టిపని, క్వారీలలో, గుట్టలలో, కొండలు, బండలు పగలగొట్టడం తదితర చేతివృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఈ వృత్తుల ద్వారా 50 సంవత్సరాలకే వడ్డెరలు వృద్ధాప్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ వడ్డెరలకు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్లు ఇస్తామని, క్వారీలలో, గుట్టలలో తగు సముచిత స్థానం కల్పిస్తామని కూటమి ప్రభుత్వ నాయకులు గతంలో హామీ ఇచ్చారని తెలిపారు. అ హామీలను నేడు నెరవేర్చడంలో, ప్రభుత్వం నీరు కారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ వడ్డెరలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వడ్డెరల కులస్తులను అగ్రవర్ణాలకు చెందిన వారు రాపూరు మండలంలోని పగిలి గ్రామానికి చెందిన అంకయ్య పై కక్ష సాధింపు చర్యలకు దిగారని తెలిపారు. ఆ దాడులను అరికట్టేలా, తమకు సామాజిక రక్షణ చట్టం కల్పించాలని కోరారు. తమ వడ్డెరలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చేల తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం : వేమిరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాయి బ్రాహ్మణులను గుర్తించి వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం హర్షనీయమని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నర్తకి సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ నిర్వా కంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు టిడిపి ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా రావూరు రాధాకృష్ణమనాయుడు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలంలోని చౌటపాళెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్‌గా రావూరు రాధాకృష్ణమ నాయుడు ఎన్నికయ్యారు. సభ్యులుగా తాటిపర్తిపాలెం గ్రామానికి చెందిన యనమల కృష్ణయ్య, కంటేపల్లి గ్రామానికి చెందిన ఆస్తోటి నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమ నాయుడు మాట్లాడుతూ.. కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని తెలిపారు. తమకు పదవి రావడంలో సహకరించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమిరెడ్డి సహకారంతో చౌటపాళెం సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శ్రావణమాసంలో రాష్ట్రంలో పేదల ఇళ్ల గృహ ప్రవేశాలు లేనట్లే!

● సోమిరెడ్డి కాలుతో తంతే గోడలు పడిపోయే.. ● లే అవుట్ లపై కూడా చర్యలు లేవు ● బీజేపీ నేత మిడతల రమేష్ ఆగ్రహం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఈ శ్రావణ మాసంలో పిఎంఏవై పథకంలో మూడు లక్షల గృహప్రవేశాలు జరుగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితుల్లో రాష్ట్రంలో 30వేల గృహప్రవేశాలు కూడా జరిగే పరిస్థితి లేదని బిజెపి నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతిని రమేష్ పరిశీలించారు. ఈ జిల్లాలో గత సంవత్సర కాలంగా నిర్మాణాలు ఆగిపోయి ఉన్నాయి. ఎలాగూ నెల్లూరు జిల్లాలో గృహప్రవేశాలు జరగవు. రాష్ట్రంలో కూడా గృహప్రవేశాలు జరిగే వాస్తవ పరిస్థితులలో నిర్మాణాలు జరగలేదు. రాష్ట్రంలో జరిగిన నిర్మాణాలు అన్నీ కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. మౌలిక వసతులు లేకుండా జరిగిన నిర్మాణాలు లబ్ధిదారులకు నివాస యోగ్యం కావు. అసంపూర్ణ గృహాల నిర్మాణం వలన శ్రావణ మాసంలో గృహప్రవేశాలు జరిగే అవకాశం లేదని రమేష్ తెలిపారు. కాలితో తంతే పడిపోయే గృహాలను పరిశీలించిన గృహ మంత్రి మాట అధికారులు పట్టించుకోవడం లేదా! సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సాక్షాత్తు గృహ నిర్మాణ మంత్రి పార్థసారథిని తీసుకువచ్చి కాలితో తంతే పడిపోయే ఇళ్లను చూపించారు. ఆ ఒక్క లేఔట్‌లో 65లక్షల మేర కేంద్ర నిధులు దుర్వినియోగం జరిగాయని తేల్చారు. అయినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు.. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాలు జరిగేందుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలి. ఉన్న స్కీము రానున్న కొత్త స్కీము రెంటిని 7వేల మంది లబ్ధిదారులు కోల్పోతున్నారు. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాలకు ఎంపికైన జాబితా నుండి 7వేల మంది లబ్ధిదారుల పేర్లను హౌసింగ్ కార్పొరేషన్ వెబ్ సైట్ నుండి తొలగించారు. ఆ లబ్ధిదారుల పేర్లు జాబితా రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కనిపించకుండా చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ చేసిన హౌసింగ్ జాబితాలో ఆ పేర్లు నమోదు అలానే ఉన్నాయి. కేంద్ర మోడీ సర్కార్ కొత్తగా నిర్మించే గృహాల లబ్ధిదారులకు రెండు లక్షల 50 వేల రూపాయలు అందిస్తుంది. రాష్ట్ర హౌసింగ్ జాబితా నుండి తొలగింపబడిన లబ్ధిదారులు ఉన్న పథకాన్ని కోల్పోయి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించే నూతన పథకానికి కూడా అనర్హులుగా మిగులుతున్నారు. హౌసింగ్ అధికారులు ఈ విచిత్ర విధానాలను ఎందుకు చేస్తున్నారో హౌసింగ్ మంత్రి రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు.

## దూదేకుల యూత్ నూతన కమిటీకి ఘన సన్మానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు శాంతినగర్‌లోని దూదేకుల జిల్లా కార్యాలయము లో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ అధ్వర్యంలో నూతనంగా ఎన్నిక అయిన జిల్లా యూత్ కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ (అగ్ని), ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ (నాగుల వెలటూరు సర్పంచ్), ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్, కోశాధికారి షేక్ మహమ్మద్ (డీసీ పల్లి) లను జిల్లా కమిటీ, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ మాట్లాడుతూ.. జిల్లా యూత్ కమిటీ, నెల్లూరు జిల్లా లో ఉన్న అన్ని మండలాలకు యూత్ కమిటీ లను ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది. జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ మాట్లాడుతూ.. నన్ను జిల్లా యూత్ అధ్యక్షులు గా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు డీపీ మస్తాన్‌కి మిగతా రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న దూదేకుల కులస్తుల జనాభా, వారి సమస్యలు తెలుసుకొనుటకు గడప గడపకు దూదేకుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఒక్క నెల్లూరు పట్టణంలోనే దాదాపు 25వేల మంది దూదేకుల కులస్తులు ఉన్నారని తెలియచేస్తూ, ప్రతి కుటుంబానికి వెళ్లి వారి వివరాలను సేకరించి, వారికి ఉన్న సమస్యలను అడిగి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. దూదేకుల కమ్యూనిటీ హాల్ కొరకు అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని, అయితే ఇంతవరకు మాకు ఎలాంటి స్థలాన్ని కేటాయించలేదని, ఈ విషయం మీద ఎమ్మెల్యే, మంత్రులను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ షేక్ హజరత్, జిల్లా ఎంప్లాయ్ అధ్యక్షులు షేక్ ఖాజావలి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ బాషా, జహీర్, నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, నగర యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలాలి, కోవూర్ మండల అధ్యక్షుడు షేక్ హజరత్, ప్రధాన కార్యదర్శి షేక్ రహమతుల్లా, ముత్తుకూరు మండల అధ్యక్షుడు షేక్ శివ బాబు, మహిళా నాయకురాలు వహీదా, షహీనా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిలో ఆరోగ్య అవగాహన సదస్సు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, జలదంకి ప్రాంగణంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం జరిగింది. ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కార్యకర్తగా శ్రీ సాయి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి పాల్గొన్నారు. ఆశా వర్కర్ మానస ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి పిల్లలకు ఆల్బెండజోన్ 40ఎంజీ మాత్రలను ప్రతి తరగతి విద్యార్థులకు అందజేశారు. కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఈ మాత్రల ప్రాముఖ్యతను, నులి పురుగుల నిర్మూలనా క్రియను వివరించారు. క్యాంపస్ అకడమిక్ ఇంచార్జి నజీర్ మాత్రలు వేసుకునే విధానాన్ని వివరించి వారంతట వారే సంతోషంగా వేసుకునేట్లు మోటివేషన్ చేసి, విద్యార్థుల చేత మింగించారు. ఇది ఆరోగ్యవంతమైన పిల్లలుగా తయారు చేయడానికి ఏపీ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో స్కూల్ విద్యార్థులకు, ప్రత్యేకంగా కిశోర విద్యార్థులకు చక్కని కార్యక్రమం. విద్యార్థులకు చక్కగా ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికీ శ్రీ సాయి అధ్యాపక బృందం ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాలతో సోమవారం ఉదయం జిల్లాలోని యువతలో జనరల్ పబ్లిక్‌లో హెచ్ఐవి, సుఖవ్యాధులు, డ్రగ్ అడిక్షన్ గురించి అవగాహన కలిపించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో 2నెలల ఇంటెన్సిఫీడ్ ఐవిసి క్యాంపె యన్ ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత ప్రారంభించారు. ఈ ర్యాలీ డిఎం అండ్ హెచ్ ఆఫీస్ నుండి బయలు దేరి ప్రభుత్వ బిఇడి కాలేజీ వరకు తిరిగి డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ కు చేరుకుంది. అనంతరం డిఎం అండ్ హెచ్ఓ సుజాత మాట్లాడుతూ.. యువతతో పబ్లిక్‌లో ఎక్కువగా అవగాహనా కార్యక్రమాలు రూపొందించాలని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, అర్బన్ హెల్త్ సెంటర్స్ వద్ద కూడా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ అండ్ టీబి ఆఫీసర్ డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలు అందరు గ్రామ స్థాయిలో కార్యక్రమాలు రూపొందించి అవసరమైన గ్రామాలలో డోర్ టూ డోర్ అవగాహన కలిపించాలని, ఈ కార్యక్రమములో వారానికి ఒక టీం చొప్పున 8 వారాలు 8 టిమ్స్ తో జిల్లాలోని 200 గ్రామాలలో, 400 స్కూల్స్‌లో, 86 కాలేజ్‌లలో, ఇంటింటి ప్రచారంలో భాగంగా 700 ఇండ్లను సందర్శించి అవగాహన కల్పించాలని సుచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, ఆరోగ్య శాఖా సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా మంగళవారం గండిపాలెం హైస్కూల్ నందు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శివకల్పన మాట్లాడుతూ విద్యార్థులు నులిపురుగుల దినోత్సవంలో తగు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ముఖ్యంగా హ్యాండ్ వాష్, అనీమియా, పర్సనల్ హైజిన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్ పిల్లలకి వేయడం జరిగింది. ఈరోజు ఉదయగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1-19 సంవత్సరాలు గల విద్యార్థులకు 6623 ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగించడం జరిగింది. ఈరోజు మిగిలినపిల్లలకి ఆగస్టు 20వ తేదీన మింగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ శ్రావణ్ కుమార్ సత్కారం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం జరిగిన రెవిన్యూ డివిజనల్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా కావలి తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికైన తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను మంగళవారం ఆయన ఛాంబర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులైన బొంతా శ్రీనివాసులయాదవ్, వారి బృందం శ్రావణ్ కుమార్‌ని సేవతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొంది ఉద్యోగస్తుల పక్షాన నిలబడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బొంత శ్రీనివాసులు యాదవ్ తెలిపారు.



# వైయస్ఆర్సీపీలోకి భారీగా వలసలు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నారు. సోమవారం నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్సిపి ఆఫీసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇనఛార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మద్దతుగా 15వ డివిజన్ యూత్ లోకేష్, అజయ్, గుణవంత్ ఆధ్వ ర్యంలో 100 మంది యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో యువతకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని తెలి పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న విధానాలతోనే ఆ పార్టీ తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటకటుకుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేసిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎందుకు వదులుకున్నామని వేదన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న ప్రజల ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగానే పెద్ద ఎత్తున ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేరువ అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత సాయి, బాను, సాగర్, బాషా, సుకేష్, సుధీర్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# సంగం బస్టాండ్‌ను పరిశీలన : ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి



నెల్లూరు/సంగం, మేజర్‌న్యూస్ : సంగం బస్‌స్టాండ్ సెంటర్‌ను ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ బస్ స్టాండ్ సమస్యను పరిష్కరించేందుకు ఆయన స్థల పరిశీలన చేశారు. స్థలంకి సంబంధించి ఆర్టీసీ అధికారులు, తస్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలంకి సంబంధించిన రికార్డులు తదితర వివరాలపై తహసీల్దార్ కార్యాలయంకి వెళ్లి తహసీల్దార్ సోమ్లా నాయక్‌తో మాట్లాడారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో చర్చించి గ్రామస్థుల సహకారంతో త్వరలో సంగంలో ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. బస్టాండ్ సెంటర్లో కంట్రోల్ పాయింట్ ఏర్పాటు కోసం ఇక్కడ నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి రామనారాయణతో అన్ని విషయాలు చర్చించి త్వరితగతిన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు సంగం పీఏసీఎస్ చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సంగం ప్రయాణికులకు జంక్షన్ అని అటు పొదలకూరు, చేజర్ల, కలువాయి, ఏఎస్పేట, ఆత్మకూరు, కలిగిరి, పామూరు దుత్తలూరు, ఉదయగిరి, కనిగిరి వరకు బస్సుల రాకపోకలు కొనసాగిస్తూ ప్రయాణికులతో నిత్య రద్దీగా ఉంటుందన్నారు. అయితే ప్రయాణికులకు సరియైన వసతి సౌకర్యాలు లేని కారణంగా రహదారిమీదనే ప్రయాణికులు నిలబడి వేచి వుండాల్సిన పరిస్తితి అనేక సంవత్సరాలుగా జరుగుతుందన్నారు. అదేవిధంగా కడప, బద్వేలు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కర్నూలు, నంద్యాలకు ఈ సంగం బస్టాండ్ జంక్షన్‌గా వుందన్నారు. ముఖ్యంగా మహిళలకు కనీస అవసరాలైన మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జోనల్ చైర్మన్కు వివరించారు. మంత్రి రామనారాయణ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను త్వరగా పరిష్కరించేదుకు చైర్మన్ ఆధ్వ ర్యలో బస్టాండ్ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని చైర్మన్ సురేష్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శివకేశవ యాదవ్, ఏఈ శుభాషణ్, టీడీపీ జిల్లా సీనియర్ నేత కొరిమెర్ల శ్రీనివాస చౌదరి, సుబ్బరాజు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలను గుర్తించి తొలగించండి : కమిషనర్



నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను గుర్తించి యజమానులకు హెచ్చరికలను జారీ చేసి తొలగించేలా చర్యలను చేపట్టాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక శోధన్ నగర్, శివగిరి కాలనీ, జాకీర్ హుస్సేన్ నగర్, మైపాడు గేట్ సెంటర్, రంగనాయకులపేట పినాకిని పార్క్ తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. రోడ్లను ఆక్రమిస్తూ డ్రైను కాలువలపై ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. రోడ్డు మార్జిన్ దాటి డ్రైన్ కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా నిలిచే అన్ని నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం స్థానిక మైపాడు గేటు సెంటర్ వద్ద జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ వెండర్ ప్రాజెక్టు పనుల పురోగతిని కమిషనర్ పర్యవేక్షించారు. పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనల మేరకు రూపొందుతున్న ప్రాజెక్ట్ ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక కెవిఆర్ పెట్రోల్ బంక్ దగ్గర చికెన్ షాప్‌ను తనిఖీ చేసి ట్రేడ్ లైసెన్స్, నగరపాలక సంస్థకు చెల్లించవలసిన పన్నులను పరిశీలించారు. షాపులో నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి, పరిశుభ్రతను మెరుగుపరచాలని యజమానికి సూచించారు. అనంతరం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, ముత్తుకూరు రోడ్డు ఫ్లైవర్ ల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాలలో పచ్చదనం పెంచేందుకు మొక్కలను నాటి కళాత్మకమైన పెయింటింగ్ పనులను చేపట్టాలని సూచించారు. నగర వ్యాప్తంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేందుకు అవసరమైన మొక్కలు నాటడం, ఫౌంటెన్ల ఏర్పాటు, పచ్చదనం పెంపు, పెయింటింగ్ పనులను విరివిగా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ ఎన్.భానుశ్రీ, ఇంజనీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ హిమబిందు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుని పార్థివదేహానికి నివాళి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నగరంలోని 43వ డివిజన్ జెండావీధిలో వైఎస్ఆర్సిపి నేత ఎంఎండి నిజాముద్దీన్ తండ్రి జలాలుద్దీన్ పార్థివదేహానికి మంగళవారం నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలాలుద్దీన్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## మర్రిపాడులో నులిపురుగుల మందులు పంపిణీ



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమములో భాగంగా మర్రిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపినాథ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిపాడు మండలంలోని 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయం నందు వైద్యాధికారి గోపీనాథ్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా ఆరు నెలలకోసారి ఈ నివారణ మాత్రలు తీసుకోవాలని సూచించారు. తద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని, విద్యార్థులు టాయిలెట్‌కు వెళ్ళే సమయంలో కాళ్ళకు చెప్పులు ధరించాలని, తాగే ముందు తినే ముందు చేతులు తరచూ శుభ్రపరుచుకోవాలి సూచించడం జరిగింది. తద్వారా విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని, చదువులో, ఆటలలో రాణించగలరని తెలియజేశారు. అదేవిధంగా పోలిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైద్యాధికారి షేక్ మష్మూరు అహ్మద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి షేక్ జావీద్, స్థానిక వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



పొదలకూరు, మేజర్‌న్యూస్ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించామని ఎంఎల్‌హెచ్‌పీ మణి చందన పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఏఎన్ఎం చిత్ర ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థిని విద్యార్థినీలకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1-19 సంవత్సరాల పిల్లలకు మాత్రలను వేశామన్నారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషక హారలోపం, రక్తహీనత ఉంటుందని, ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త ప్రభావతి ఉన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రతి ఏడాది జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని ఆగస్టు 12వ తేదీన జరుపుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. సోమవారం అందులో భాగంగా నెల్లూరు జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు. ముఖ్యంగా వైవిఎం ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుజాత, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాదర్ వలీ ఎన్‌సిడి అండ్ ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ప్రీమియం పెద్దభద్రత : ఎస్‌బీఐ డీజీఎం దినేష్ గులాటి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సమాజ పరిస్థితులను బట్టి జీవితానికి రక్షణ కల్పించేదుకై ఎస్బిఐ శాఖ చిన్న ప్రీమియం పెద్ద భద్రత పేరుతో పథకాన్ని ప్రారంభించినట్లు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామస్తాయి జన సురక్ష కార్యక్రమంకు ముఖ్య అతిధులగ గులాటి, రీజనల్ బిఎస్ఎన్ స్వామి విచ్చేసారు. ముందుగా స్థానిక బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వై రామకృష్ణ తన సిబ్బందితో కలసి స్వాగతం పలికేరు. బ్రాంచ్‌లో ఖాతాదారులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ నిర్వహన పరిలిసిలించారు. అనంతరం ఎస్బిఐ కార్యాలయంలో పచ్చదనం పెంపోందించేదుకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టేరు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దినేష్ గులాటి మాట్లాడుతూ.. జనసురక్ష పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్సన్ యోజన, సామజిక భద్రత అంశాలపై వివరించారు. సమాజంలోని పేదలు మరియు వెనకబడిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకాల లక్షం అన్నారు.దేశంలో దరిద్ర్యరేఖకు దిగువునా ఉన్న పేదలు, వెనకబడిన ప్రజలకు సకాలంలో సహాయం అందించడం ఈ పథకం యొక్క దార్శనియకత అన్నారు. ఉహించిన సంఘటనలు, ఆర్థిక అనుశ్చితలు నుండి మానవ జీవితాన్ని కాపాడుకోవాల్సిన అవసరం కొరకు ఈ మూడు పథకాలు ప్రజల సంక్షేమానికి అంఖితం చేస్తున్నామన్నారు.గ్రామస్తాయి సురక్ష కార్యక్రమం జులై ఒకటో తేదీ నుండి సెప్టెంబర్ 30వరకు ఈ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు, కేంద్ర ప్రభుత్వ పథకలైన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వార్షిక ప్రీమియం 20రూపాయలతో రెండు లక్షలు రూపాయలు భీమ పొందవచ్చు అన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన వార్షిక ప్రీమియం 436 రూపాయలతో ప్రమాద భీమయోజన రెండు లక్షలు వరకు పొందవచ్చు అన్నారు వయోపరిమితి18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులన్నారు. జన సురక్ష పథకాలు ద్వారా భద్రత లేని వారికీ భద్రత కల్పించడమే ముఖ్య లక్ష్యం అన్నారు. మరిన్ని వివరాలు కొరకు స్థానిక బ్రాంచ్‌ను సంప్రదించి మరెన్నో బ్రాంచ్ సేవలను తెలుసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మాజీ నగదు అధికారి వి.కోటేశ్వరరావు, డిప్యూటీ మేనేజర్ షేక్. షబ్బీర్, డిప్యూటీ మేనేజర్ ఓం ప్రకాష్, సర్వీస్ మేనేజర్ విజయ్ కృష్ణ క్యాషియర్ మహేష్, సీనియర్ అస్సోసియేట్ సుబ్బు కృష్ణ, సురేష్, పెంచలయ్య, శ్రావణి, మహేష్, ఎఫ్ఓఎస్ బ్రాహ్మయ్య, ఏపీఎం సుధాకర్, పొదుపు మహిళలు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించిన జోనల్ చైర్మన్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోనే ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పరిశీలించారు. బస్టాండ్‌లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యం ఆవరణలో ఉన్న ఫ్యానుల పరిస్థితిని భవన మరమ్మతుల గురించి తదితర అంశాలను పరిశీలించి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్లో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ పరిధిలోని ప్రయాణికులు నడిచే మార్గం ఆక్రమణకు గురైందని వాటిని పరిశీలించామన్నారు. ఆక్రమణకు గురైన రోడ్డును ఆక్రమణ నుండి విడిపించి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీకి స్థలాన్ని అందించిన దాతలను ఎల్లాల రమణారెడ్డి సోదరుడు ఎల్లాల వెంకటేశ్వర్ రెడ్డి మల్లికార్జున రెడ్డి ఎల్లాల రఘురామిరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్కదిరి వెంకట రంగారావు గంగిశెట్టి హాజరత్తయ్య మెంటా రమేష్ దినేష్‌రెడ్డి మల్లాం కొండారెడ్డి మూల బాలకృష్ణారెడ్డి మెడబలిమి రామచంద్ర రమణయ్య తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ పర్వతరెడ్డి దృష్టికి బర్మశాల్ గుంట ఇళ్ళ సమస్యలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బర్మాశాల్ గుంట ఇళ్ల సమస్యలను స్థానిక ప్రజలు నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 52వ డివిజన్ ఇన్‌చార్జ్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో సోమవారం బర్మాశాల్ గుంట రైల్వే స్థలాల్లో నివసిస్తున్న స్థానిక ప్రజలు కలిశారు. ఈ సందర్బంగా వారు తమ సమస్యలను చంద్రశేఖర్ రెడ్డికి వివరించారు. బర్మశాల్ గుంట రైల్వే స్థలాల్లో ఉంటున్న తమ నివాసాలను ఈనెల 19వ తేదీ లోపు ఖాళీ చేయాలని రైల్వే వారు తమకు హెచ్చరికలు జారీ చేసి వెళ్లారన్న విషయాన్ని చంద్రశేఖర్ రెడ్డికి వారు తెలియజేశారు. తమ నివాసాలకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ఇళ్లను తొలగిస్తామని గతంలో కలెక్టర్ ఇచ్చిన హామీ నెరవేరక ముందే రైల్వే వారు ఇలా ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అంటూ చంద్రశేఖర్ రెడ్డి వద్ద వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు సకాలంలో టిడ్కో ఇల్లు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బర్మాశాల్ గుంట ఇళ్ల తొలగింపు సమస్యను మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రశేఖర్ రెడ్డి వారికి తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి లబ్ధిదారులకు టిడ్కో గృహాలు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు.



## గోపసాని ప్రసాద్‌కు నివాళి : ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో టీచర్స్ కాలనీ వాసవిలు గోప సాని ప్రసాద్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మంగళవారం ప్రసాదు గృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మధురుపాడులోనే డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దాంతో దామిశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ.. యువజన దినోత్స వం మొదటి వేడుగ్గా ఆగస్టు 12వ తేదీన ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రకటించిందని ఈ దినోత్సవం యువత సమస్యలపై అవగాహన పెంపొందించడానికి విద్యార్థినీ విద్యార్థుల హక్కుల కోసం పోరాడి సామాజిక అభివృద్ధిలో వారు భాగస్వాములు ప్రోత్సహించడానికి ఇది మంచి పరిణామం తెలిపారు. యువత సమస్యల పరిష్కారం కోసం సెమినార్లు, వర్క్షాప్లు నిర్వహించాలని సూచించారు. రూపా శీలులని వారు తెలిపారు. యువత దేశ అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడంలో యువత కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, కళాశాల పరిపాలన శాఖ అధికారి రమేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా వింజమూరులోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థులకు నులిపురుగులను నియంత్రించే ఆల్బెండజోల్ మాత్రను మింగించారు ఏఎన్ఎం బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల లోని విద్యార్థులందరికీ ఈ మాత్రను మింగించారు. నులిపురుగులు శరీరంలో ఉన్న పిల్లలు, కిశోర బాలికలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని ఆమె తెలిపారు. రక్తహీనత పోషకాలలోపం ఆకలి మందగించడం నీరసం, ఆందోళన కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు బరువు తగ్గడం తదితర లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అందుచేతనే ఆగస్టు 12వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు మాత్రమే వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారించి పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుందన్నారు. చదువుపై ఏకాగ్రతను నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని తద్వారా బడికి వెళ్లాలని ఆసక్తి కలుగుతుందని తెలిపారు. కావున మన శరీరంలో అనారోగ్య కార్యకర్తలైన ఈ నులిపురుగులను నియంత్రించేందుకు ఈ మాత్ర సరైన విధంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అంకిరెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## గృహ నిర్మాణ పర్యవేక్షించి సాధించాలి : ఎంపీడీఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించి పురోగతి సాధించాలని అనంతసాగరం మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాలలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను ఇంజనీర్ అసిస్టెంట్స్ పరిశీలించి నివేదికలో ఉన్న ఇండ్లకు రావాల్సిన సిమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా ఎప్పటికప్పుడు ఎం బుక్స్ లో నమోదు చేయాలని అన్నారు. హౌసింగ్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. స్లాబ్ పూర్తిచేసిన ఇండ్లు త్వరగా పూర్తిచేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడి వారిని ప్రోత్సహించాలని అన్నారు. హౌసింగ్ అధికారులు ఈ విషయంపై పరివేక్షించేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా సహకరించాలని అన్నారు.

# చురుకుగా నావూరు హై లెవల్ వంతెన పనులు

● మరో నాలుగు నెలలలో పూర్తి కానున్న నిర్మాణం ● నెరవేరనున్న ఐదు గ్రామాల కల ● రూ.3.62కోట్లతో నిర్మాణం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలోని నావూరు పెద్దవాగుపై రూ.3.62 కోట్లతో నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన పనులు చురుకుగా సాగుతున్నాయి. స్వాతంత్ర్యం పూర్వం నుంచి ఇప్పటివరకు ఇక్కడ వంతెన నిర్మాణం లేక ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నావూరు - నావూరుపల్లి గ్రామాల మధ్యన ప్రవహిస్తున్న పెద్దవాగు వర్షాకాలంలో పొంగి ప్రవహిస్తుంది. వాగు ఉధృతికి భోగసముద్రం, నావూరు, నావూరుపల్లి ఎస్సీ కాలనీ, చెన్నారెడ్డిపల్లి కొండలరాయుడు కండ్రిక గ్రామాలకు మండల కేంద్రంతో రాకపోకలు స్తంభించిపోతాయి. ఈ వాగు ఒక్కోసారి వారం రోజులు పాటు కూడా ఉధృతిగా ప్రవహిస్తుంటోంది. ఆ సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే మండలం, జిల్లా కేంద్రాలకు వెళ్లే పరిస్థితి లేక రాకపోకలు నిలిచిపోతాయి. ఒక మోస్తారు వర్షానికి కూడా ఈ వాగు పొంగి ప్రవహిస్తుంటోంది. దీంతో పైన ఉన్న ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. నావూరు పెద్ద వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణం ఐదు గ్రామాల ప్రజల కలగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా నావూరు పెద్దవాగుపై రూ.3.62 కోట్లతో హై లెవెల్ వంతెన మంజూరు చేస్తుంది. ఈ వంతెన నిర్మాణ పనులు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ (పీఐయు) పర్యవేక్షణలో జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ పనులు పిల్లర్ లెవల్‌కు చేరుకున్నాయి. మరో నాలుగు నెలల్లో ఈ హై లెవెల్ వంతెన నిర్మాణం పూర్తవుతుందని ఇంజనీరింగ్ విభాగం వారు పేర్కొన్నారు. దీంతో మరో నాలుగు నెలల్లో ఐదు గ్రామాల ప్రజల వందల ఏళ్ళ నాటి కల నెరవేరనుంది.

# హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములుముడి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి పిల్లల కు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టే పాటి అశోక్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి 6 నెలలకు ఒకసారి అనగా ఆగస్టు, ఫిబ్రవరి నెలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలలో రక్తహీనత నిర్మూలనకు దేశ వ్యాప్తంగా ఒకేసారి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం వల్ల నులి పురుగులను నిర్మూలించవచ్చును. ఈరోజు ఏదైనా కారణం వలన ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని పిల్లలకు మరోసారి ఆగస్టు 20వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పిల్లలు కొన్నిసార్లు తిన మంటే ఆకలి కావడం లేదంటారు, తరచూ విరోచనాలు చేసుకుంటారు, పోషకాహారం తినక బరువు తగ్గిపోతుంటారు. రక్తం తగ్గిపోయి బలహీ నంగా కనిపిస్తుంటారు. ఎందుకు ఇలా చేస్తున్నారో తెలియక తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారని, కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినో త్సవం సందర్భంగా 1-19 సంవత్సరాలలోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు, రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగు దల నిలిచిపోయి, రోగాల బారిన పడతారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ములుముడి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పి డి.రమణి, మాధవి, ఆరోగ్య కార్యకర్త బి.కుమారి ఆశా కార్యకర్తలు సుదీరమ్మ, అరుణ, చెన్నమ్మలు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో అంతర్జాతీయ యువత దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ యువత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సెట్నెల్, నెహ్రూ యువ కేంద్రం, వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ, సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు, జిల్లా యువత అధికారి ఎం.మహేంద్రరెడ్డి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారి పి. హరికృష్ణ పాల్గొన్నారు.రిజిస్ట్రార్ డా. సునీత మాట్లాడుతూ, యువత అనేది వయస్సుతో కాకుండా మనసు ఉత్సాహంతో సంబంధం కలిగి ఉంటుందని, ప్రతి ఒక్కరూ యువ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డా. విజయ, యువత చెడు మార్గాలను విడిచి మంచి మార్గంలో నడవాలని సూచించారు. నాగేశ్వరరావు, యువత దేశ అభివృద్ధిలో కీలకమని గుర్తు చేశారు. మహేంద్ర రెడ్డి, 'మేరా యువ భారత్" ద్వారా లభించే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించగా, హరికృష్ణ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు. స్టూడెంట్ కోఆర్డినేటర్ డా. హనుమారెడ్డి, మేనేజర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ గయాజ్, అధ్యాపకులు, యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో పొలం పిలుస్తోంది

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల, పడమటి ఖమ్మంపాడు గ్రామాలలో వ్యవసాయ అధికారి ఈ శైలజా కుమారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పంటలో జింకు లోపాన్ని గమనించడం జరిగిందని జింక్ లోపం వరి నాటిన నాలుగు లేక ఆరు వారాలలో కనిపిస్తుందని అన్నారు. వరి మొక్కలు పైనుంచి 3 లేదా 4వ ఆకులు లోపం కనిపిస్తుంది ఆకు మధ్య అడుగుభాగం పాలిపోయి ఉంటుందన్నారు. ఈ లోపం తీవ్రమైనప్పుడు ముదురు ఆకు చివరి తుప్పు మచ్చలు ఏర్పడి ఆకులు పేలుసుగా తయారవుతాయని అన్నారు. ఈ లక్షణాలు గమనించిన వెంటనే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటిని కలిపి ఎకరాకి 200 మీటర్లు ద్రావణాన్ని పిచికారి చేయాలని అవసరమైతే వారం రోజులు ఎవరిలో మరొకసారి పిచికారి చేసి జింకు లోపాన్ని సవరించుకోవాలన్నారు. పంటలు వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే కృష్ణవేణి, గ్రామ వ్యవసాయ సహాయకులు జోత్స్నా పాల్గొన్నారు.

## ఫార్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలను పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లి, సెయింట్ మేరీస్ ప్రైవేటు ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండాయపాలెం, హెూలీ ఎన్‌జల్ పాఠశాలలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా వారు ఫార్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షా విధానాన్ని పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా స్టూడెంట్ అసెస్మెంట్ బుక్ లెట్స్, టీచర్ హ్యాండ్ బుక్స్ అన్ని పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందని వీటిని జాగ్రత్తగా సక్రమమైన మార్గంలో వినియోగించాలని అదేవిధంగా అపార్ ఐడి ఎంట్రీ, ఎస్ఆర్‌కేవీఎం కిట్స్ బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ నూటికి నూరు శాతం పూర్తి చేయాలని తెలియజేశారు. కొండయపాలెం ప్రాథమిక పాఠశాల యందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న రాగిజావను పరిశీలించి విద్యార్థుల సంఖ్యను బట్టి రాగి పిండి, జాగ్రి వేసి నాణ్యతగా రుచికరంగా రాగిజావను తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలియజేశారు.

## ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నందిగామ టిడిపి అధ్యక్షులు ఏల్చూరి రాముని మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టువర్తి వాసు, ఆర్యవైశ్య సంఘ సెక్రెటరీ ఓరుగంటి రామకృష్ణ స్థానిక వడ్డీ పాలెంలో ఉన్న ఆయిల్ మిల్లులో వారిని ఘనంగా సన్మానించి, సత్క రించారు. అనంతరం ఆర్యవైశ్య డైరెక్టర్ రాము మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నాడని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో కూడా ఎక్కడ కూడా తగ్గకుండా కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. అలాగే తటవర్తి వాసు ఓరుగంటి రామకృష్ణ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్, నందిగామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాము ఇక్కడికి రావడం మా సన్మానాన్ని అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేటేటి వెంకట రమణారావు, వేమా రమేష్ బాబు, నాగసూరి వెంకటేశ్వరరావు, చెక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పీకే పాడులో పైప్ లైన్లుకు మరమ్మత్తులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పడమటి ఖమ్మంపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 సంవత్సరాల క్రితం వేసిన త్రాగునీటి పైపులైన్లు క్రింద చెట్లు వేర్లు అడ్డుగా ఉండడంతో 70కుటుంబాలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య, మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ కత్తి పెంచలయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దృష్టికి తీసుకుని వెళ్లి మరమ్మతులు వెంటనే చేయించాలని చర్చించడం జరిగింది. మంగళవారం పైపులైన్లకు మరమ్మత్తులు చేయించారు. పడమటి ఖమ్మంపాడు గ్రామపంచాయతీ లోని పైపులైన్లు మరమ్మత్తులు గురైన వెంటనే తగు చర్యలు చేపట్టి త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా గ్రామ ప్రజలకు సురక్షితమైన నీటిని అందిస్తామని గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య పేర్కొన్నారు.

మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు..

# రెవెన్యూ విభాగం కృషి చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరాన్ని మోడల్ సిటీగా రూపొందించేందుకు అవసరమైన పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిని సారించి, రెవెన్యూ విభాగం లోని ప్రతి ఒక్కరూ ఆమేరకు కృషి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి, మొండి బకాయి దారులకు లోక్ అదాలత్ కోర్టు ద్వారా నోటీసులను జారీ చేయాలని ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థకు 50 వేల రూపాయలకు పైబడి బకాయిలు ఉన్న వారందరూ సెప్టెంబర్ నెల 13వ తేదీన జరిగే లోక్ అదాలత్ కోర్టుకు హాజరయి, అపరాధ రుసుములను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడ్మిన్ కార్యదర్శుల లాగిన్‌లలో ఉన్న సర్వీస్ రిక్వెస్ట్ లను వేగవంతంగా క్లియర్ చేసి ప్రజలకు అందించాల్సిన పౌర సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. పాలన సౌలభ్యం దృష్ట్యా నగరవ్యాప్తంగా అన్ని సచివాలయాలలో చేపట్టిన బదిలీలలో భాగంగా నూతనంగా సచివాలయాలలో బాధ్యతలు స్వీకరించిన అడ్మిన్ కార్యదర్శులు తమ పరిధిలోని పన్నుల వసూళ్లలో మెరుగైన ఫలితాలను రాబట్టాలని సూచించారు. బకాయి ఉన్న ప్రతి ఒక్క ఇంటిని సందర్శించి పన్నుల వసూళ్లను ప్రతిరోజు క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. టాక్స్ రివిజన్ సర్వే ద్వారా సేకరించిన డేటా మేరకు నూతన భవనాలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, అదనపు అంతస్తులకు పన్నులను విధించి, ఖాళీ స్థలం పన్నులను వంద శాతం వసూలు చేయాలని సూచించారు. పన్నులు బకాయిలు ఉన్న అన్ని ఖాళీ స్థలాలలో యజమానులకు సూచనలు జారీ చేస్తూ నోటీసు బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. దీర్ఘకాల పన్నుల బకాయిలు ఉన్న డబల్ ఎంట్రీ, నాట్ ట్రేసబుల్, రోడ్డు వైండింగ్ అసెస్మెంట్ నెంబర్లను అధికారికంగా ప్రకటిస్తూ క్షుణ్ణంగా పరిశీలించి డిక్లరేషన్ ఇస్తూ పిదప సంబంధిత అడ్మిన్ కార్యదర్శి, ఆర్.ఐ, ఆర్.ఓ. లు నిర్ధారించాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, రెవెన్యూ సూపరింటెండెంట్ చినబాబు, ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# ప్రజలకు మేలు చేకూరేల విధులు నిర్వహించండి

## జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో మంగళవారం 17 మందికి పదోన్నతులు, ఇద్దరికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో సీనియర్ సహాయకులుగా ఒకరికి, జూనియర్ సహాయకులుగా 16 మంది ఉద్యోగులకు పదోన్నతులు, 2 ఇద్దరికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి జె.మోహన్ రావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. సెప్టెంబరు, 2021 నుండి ఇప్పటి వరకు 137 మంది ఉద్యోగులకు వివిధ హోదాలలో పదోన్నతులు కల్పించామని అదేవిధంగా 83 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందించామని తెలియజేశారు. ఈ నెలఖరు లోపు షుమారు 25 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించుటకు తగు చర్యలు తీసుకొనబడుతున్నట్లు తెలిపారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులు వారికి కేటాయించిన స్థానాలలో శ్రద్దగా, బాధ్యతగా పనిచేసి ప్రజలకు మేలు చేకూరేలా విధులు నిర్వహించాలని, పంచాయితి రాజా వ్యవస్థకు ముఖ్యంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంకు మంచి పేరు తీసుకొని రావలని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో ఎప్పటికప్పుడు పదోన్నతులు, కారుణ్య నియామకాలు త్వరితగతిన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్‌కి సన్మానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం గుండ్లపాలెం వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన నెల్లూరు రూరల్ మండలం లోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన చేనేత కుల బంధువు అయినటువంటి పముజుల ప్రదీప్‌ను నెల్లూరు జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో చేనేత కుటుంబాల్లో ముఖ్యమైన కుటుంబం నుండి వచ్చిన పముజుల ప్రదీప్ ఎన్నో ఏళ్లుగా చేనేత సమస్యల మీద ఎన్నో ఉద్యమాలు పోరాటాలు కార్యక్రమాలు చేశారు. జిల్లాలో ఎక్కడ చేనేతలకు సమస్య వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి ఆ సమస్యను తీర్చే విధంగా ఆయన కృషి చేస్తారు. ఇలాంటి గొప్ప వ్యక్తికి ప్రభుత్వం గుర్తించి వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా నియమించడం జిల్లాలో ఉండే చేనేత కులస్తులందరూ ఎంతో ఆనందంతో ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ గోపాల్, స్థానిక చేనేతలు పముజుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో యాంటీ ర్యాగింగ్ డే



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు గ్రామంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. రిజిస్ట్రార్ డా. కె.సునీత, వెంకటచలం ఎస్ఐ ఎం.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. రిజిస్ట్రార్ డా. సునీత మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాన్ని ర్యాగింగ్-ఫ్రీ కాంపస్‌గా కొనసాగించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. ఎస్ఐ ఆంజనేయులు ర్యాగింగ్ చట్టపరంగా శిక్షార్హమని, 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ విజయ విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహపూర్వకతతో మెలగాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్ అఫైర్స్ కోఆర్డినేటర్ డా. ఎం.హనుమారెడ్డి ర్యాగింగ్ అనర్థాలు, శిక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడబోమని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నెల్లూరు పర్యటన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా, నేడు బుధవారం నెల్లూరు జిల్లాకు విచ్చేసి పలు ముఖ్యమైన కార్యక్రమాలలో పాల్గొననున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుల పర్యటన వివరాలను తెలిపారు. పర్యటన వివరాలు ఉ. 7:30 గంటలకు వేదాయపాలెం సెంటర్ వద్ద 'చాయ్ పే చర్చ' కార్యక్రమం, 10:00 గంటలకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి, 10:30 గంటలకు వీఆర్సీ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీగా కస్తూర్బా కళాక్షేత్రానికి చేరుకుంటారు. 11:30 గంటలకు కస్తూర్బా కళాక్షేత్రం వద్ద జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం, మధ్యాహ్నం 2:00 నుండి 4:00 గంటల వరకు జిల్లా బీజేపీ కార్యాలయంలో మీడియా మిత్రులతో 'ముఖాముఖి' కార్యక్రమం, సాయంత్రం 5:15 నగరంలోని గాంధీబొమ్మ వద్ద నున్న శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు, 5:30 గంటలకు చిన్న బజార్ వద్ద స్వర్ణకారులతో సమావేశం. సాయంత్రం 7:00 గంటలకు వేదాయపాలెంలో దువ్వూరు రాధాకృష్ణరెడ్డి నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొని అనంతరం రాత్రి విశాఖపట్నానికి తిరిగి పయనమవుతారని తెలిపారు.

## నులిపురుగుల మందులు పంపిణీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం ముస్తాపురం, పాతాళపల్లి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్ బుక్‌లను పరిశీలించారు. అనంతరం పాతాళపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మందులను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.